VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: +91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 3 సంచిక: 356, పేజీలు - 08
శనివారం, ఏప్రిల్ 13, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## రేవంత్‌ను బలపరుస్తున్న విపక్షాల రాజకీయం

### - తెలంగాణ సీఎంకు అన్నీ కలసి వస్తున్నాయా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు రేవంత్ రెడ్డి చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం కన్నా ఎక్కువగా రేవంత్ రెడ్డినే విపక్షాలు టార్గెట్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఉండదని హెచ్చరికలు పదే పదే వస్తున్నాయి. రేవంత్ రెడ్డి కూడా తనపై కుట్ర జరుగుతోందని అంటున్నారు. రేవంత్ రెడ్డి భయపడుతున్నారన్న అభిప్రాయంతో విపక్షాలు మరింతగా దాడి చేస్తున్నాయి. నిజానికి ఈ రాజకీయాలను కాస్త తరచి చూస్తే రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ తో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని అనిపిస్తుంది. ఆయనను బీఆర్ఎస్, బీజేపీ కలసి సంయుక్తంగా బలపరుస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఓ సామెత చెప్పినట్లుగా విపక్షాలు రాళ్లు విసిరితే వాటిని పట్టకుని తన చుట్టూ దుర్భేద్యమైన రక్షణ కోటను రేవంత్ రెడ్డి కట్టుకుంటున్నట్లుగా కనిపిస్తోంది.

#### ప్రభుత్వ మనుగడపై విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్న రేవంత్ రెడ్డి

ప్రభుత్వం ఏర్పడి ఏర్పడగానే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ మనుగడపై ప్రకటనలు ప్రారంభించారు. ముందుగా కడియం శ్రీహరి ఈ ఆరోపణలు చేశారు. ఎంతో కాలం ప్రభుత్వం ఉండదన్నారు. కానీ ఆయనే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు అవే ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా హరీష్ రావు కూడా ప్రభుత్వం ఎంత కాలం ఉంటుందో చెప్పలేమంటున్నారు. ఈ ఆరోపణల్ని అవకాశంగా తీసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని రేవంత్ రెడ్డి ఆకర్షిస్తున్నారు. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇప్పటికే ముగ్గురు అధికారికంగా చేరిపోయారు. మరో పాతిక మంది లైన్‌లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మైండ్ గేమ్ ప్రారంభించింది. ఇది నైతిక విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ గగ్గోలు పెడుతోంది. అయితే గతంలో బీఆర్ఎస్ చేసింది ఏమిటన్నది ప్రధాన ప్రశ్నగా వస్తోంది. తాము అనర్హతా వేటు కోసం ప్రయత్నిస్తామని హెచ్చరిస్తోంది. అయితే ఈ విషయంలో స్పీకర్ దే తుది నిర్ణయం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న స్పీకర్లు ఎలాంటి సంప్రదాయాలు పాటించారో ఇప్పటి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా అదే సంప్రదాయం పాటిస్తారు. అందువల్ల అనర్హతా అనే ప్రశ్న రాదు. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటే అసలు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం కూడా ఉండదు.

#### ప్రభుత్వ మనుగడ కోసమే ఆకర్ష్ అన్న భావన కల్పిస్తున్న రేవంత్

బీఆర్ఎస్ నేతల ప్రకటనలతో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చి వేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రయత్నిస్తున్నాయని అందుకే ప్రభుత్వ స్థిరత్వం కోసం తప్పడం లేదన్న సంకేతాలను రేవంత్ పంపుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు ఇంటర్వ్యూల్లో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను ఆకర్షించడానికి వ్యతిరేకంగా మాట్లాడారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను రెండు సార్లు కేసీఆర్ ఆకర్షించారని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలను విలీనం చేసుకన్నారని దాని వల్ల ఆ పార్టీ ఓటమి నుంచి తప్పించుకోలేకపోయిందని గుర్తు చేశారు. అందుకే ఎమ్మెల్యేను ఆకర్షించడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వంపై కుట్ర చేస్తే మాత్రం ఊరకునేది లేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నారని ప్రజలకు చెప్పగలిగే స్థితిని ఆయా పార్టీల నేతల ప్రకటనలు తీసుకొచ్చారు. దీంతో రేవంత్ ఎమ్మెల్యేలను ఆకర్షించి తాను చేయాల్సింది చేసుకుంటూ పోతున్నారు. అధికారం చేతుల్లో ఉంటే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లాగేసుకోవడం ఎంత సులువో కేసీఆరే చూపించారు.

#### రేవంతే పదేళ్లు సీఎంగా ఉంటారని సొంత పార్టీ ప్రత్యర్థులతో అనిపించిన బీఆర్ఎస్, బీజేపీ

ప్రభుత్వాన్ని తాము

6లో ▶

## అంబేద్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు

### - రాజ్యాంగంపై మోదీ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో సార్వత్రిక ఎన్నికల తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ పార్టీలు తమ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే అధికార, విపక్షాలు మాటల యుద్ధానికి దిగుతున్నాయి. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమికి ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ తానై దేశవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని ఇండియా కూటమి నేతలు తీవ్ర విమర్శలు, ఆరోపణలకు దిగుతున్నాయి. ఈ క్రమంలోనే నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రతిపక్షాల విమర్శలకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్ ఇచ్చారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలపై ప్రధాని మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా గౌరవిస్తుందని తెలిపారు. ఒకవేళ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా వచ్చినా ఆయన కూడా ఇప్పుడు దాన్ని రద్దు చేయలేరని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ప్రసంగించిన

6లో ▶

## సీబీఐ కస్టడీకి కవిత

- రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ప్రవేశ పెట్టిన సీబీఐ
- లిక్కర్ పాలసీ కేసులో కవితదే కీలక పాత్ర అన్న సీబీఐ అధికారులు
- కవిత వాట్సాప్ చాట్ ను కోర్టుకు అందించిన అధికారులు





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వరుస షాకులు తగులుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే కవితను అరెస్ట్ చేసిన ఈడీ కస్టడీకి తీసుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జ్యుడీషియల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న కవితను గురువారం రోజున సీబీఐ అధికారులు అరెస్ట్ చేసి శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి విచారించేందుకు కవితను ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోరగా వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. దీంతో ఈనెల 15వ తేదీ వరకు కవితను సీబీఐ అధికారులు విచారించనున్నారు. ఇప్పటివరకు తీహార్ జైలులో ఉన్న కవితను అధికారులు సీబీఐ హెడ్ క్వార్టర్స్‌కు తరలించనున్నారు. కవితను మూడు రోజుల పాటు ఇక్కడే విచారించనున్నారు.

6లో ▶

## వరంగల్‌లో కేసీఆర్ వ్యూహం

### - ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా మారాయి. అందులోనూ వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పాలిటిక్స్ ఆసక్తికరంగా మారాయి. వరంగర్ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను బీఆర్ఎస్ ప్రకటించగా కొన్ని రోజులకే తండ్రీ కూతుళ్లు బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కడియం కావ్యను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో బీఆర్ఎస్

6లో ▶

## మళ్లీ అదే ముగ్గురు, ఓటేస్తే సంక్షేమం వద్దన్నట్లే

### - గుంటూరులో జగన్ వ్యాఖ్యలు

**గుంటూరు (ప్రశ్న న్యూస్)** గుంటూరులో జరిగిన వైసీపీ మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ మరోసారి విపక్షాలపై నిప్పులు చెరిగారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ఓటు వేయాలని జగన్ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకూ మధ్య జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధంగా ఆయన అభివర్ణించారు. 2014 తరహాలోనే మళ్లీ ముగ్గురు మోసం చేసేందుకు గుంపుగా వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జగన్ కోరారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అంతా అబద్ధాలు బుర్రకథగా చెబుతున్నారని జగన్ ఆరోపించారు. కానీ ఇదే కూటమి 2014లో ఇచ్చిన హామీల్ని ఒక్కటీ నిలబెట్టుకోలేదన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని,

6లో ▶



## ఈ ఐదేళ్లలో బాగుపడింది ఐదుగురే

- బాపట్ల జిల్లా రేపల్లెలో ప్రజాగళం సభ
- ఇప్పటికీ తాను కుర్రాళ్లలానే ఆలోచిస్తానన్న చంద్రబాబు
- జగన్ శవాలతో వస్తున్నాడని, తాము నేతలతో కలిసి వస్తున్నామని వెల్లడి
- సిగ్గులేకుండా అబద్ధాలు చెప్పడంలో జగన్ దిట్ట అని విమర్శలు



**బాపట్ల (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్ల జిల్లా రేపల్లెలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, 1995లో విజన్ 2020 తీసుకువచ్చానని, ఇప్పుడు తనకు 73 ఏళ్లయినా నవయువకులకు ఎలాంటి ఆలోచనలు

6లో ▶

## పులివెందుల పూల అంగళ్ల వద్ద తేల్చుకుందాం రా

- ప్రచారంలో స్పీడు పెంచిన వైఎస్ షర్మిల
- వైఎస్ అవినాష్ రెడ్డి మీద తీవ్ర విమర్శలు
- పులివెందుల పూల అంగళ్ల వద్ద తేల్చుకుందామని సవాల్



**కడప (ప్రశ్న న్యూస్)** ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రచారంలో స్పీడు పెంచారు. కడప లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు షర్మిల. అటు వైసీపీ నుంచి తమ్ముడు వైఎస్ అవినాష్ రెడ్డి రంగంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కడప రాజకీయం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. అందుకు తగ్గట్లుగానే అవినాష్ రెడ్డి మీద విమర్శలు, ఆరోపణలు చేస్తూ దూకుడుగా షర్మిల ప్రచారం చేస్తున్నారు. తనకు తోడుగా వైఎస్ వివేకా కుమార్తె సునీత కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇద్దరూ కలిసి వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రమేయం గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. అయితే శుక్రవారం వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తతలు తలెత్తాయి. కడప జిల్లా లింగాలలో షర్మిల శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు కొంతమంది గొడవకు దిగారు. వైఎస్ జగన్‌కు అనుకూలంగా వైసీపీ జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు. షర్మిల ప్రసంగానికి అడ్డుపడ్డారు. వీరికి పోటీగా కాంగ్రెస్ శ్రేణులు సైతం నినాదాలు చేయడంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అయితే సకాలంలో జోక్యం చేసుకున్న పోలీసులు పరిస్థితి సద్దుమణిగేలా చేశారు. అనంతరం మాట్లాడిన షర్మిల వైఎస్సార్‌సీపీ మీద, వైఎస్ జగన్, వైఎస్

6లో ▶

## ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- కృత్రిమ నీటి కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశం
- ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సూచన
- ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని అన్నదాతల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై సీఎం రేవంత్ శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. 'వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు

6లో ▶

## ఆ 2 దేశాలకు వెళ్లొద్దు

### - భారతీయులకు కేంద్రం సూచనలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పైకి హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడులకు ప్రతీకారంగా గాజా భూభాగంలోని హమాస్ లక్ష్యాలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ బలగాలు తీవ్ర యుద్ధానికి దిగాయి. కొన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతుండగా మరికొన్ని దేశాలు మాత్రం యుద్ధం ఆపాలని ఇజ్రాయెల్‌కు

6లో ▶

# సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన

**- మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి**





**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోని హనుమాన్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి శుక్రవారం ఉదయం సందర్శించి కాలనీలోని పలు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లకు. సంబంధించిన సమస్యలనూ స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తాగునీటికి సంబంధించినటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అలాగే పారిశుద్ధ్యం కి సంబంధించి కూడా పూర్తిస్థాయిలో తమ సిబ్బందిని ఉపయోగించుకొని కాలనీలను శుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తున్నమని రానున్న రోజుల్లో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ శ్రీధర్ బాబు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో సామాన్య ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ పాలకవర్గం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు , కాలనీ వాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బంగారం, వజ్రాలు తదితర ఆభరణాల వ్యాపారాలలో ప్రముఖ సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాభై వేల కోట్ల రూపాయిలకు మించి రికార్డు వార్షిక టర్నోవర్ సాధించినట్లు పేర్కొంది. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థను మరింతగా విస్తరించే భాగంలో రానున్న రోజులలో న్యూజిలాండ్, ఈజిప్ట్, బంగ్లాదేశ్ తో పాటు, ఐరోపాలోని మరికొన్ని ప్రాంతాల్లో అదనంగా కొత్త షోరూములను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి, వచ్చే ఏడాది లోపు 100 కొత్త షోరూములు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. తద్వారా అదనంగా 7,000 మంది ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా వర్క్ ఫోర్స్ ను 28,000కి పెంచడం మరో లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. అలాగే జార?ండ్, గోవా, అస్సాం, త్రిపుర, జమ్మూ, కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు మలబార్ ఉనికిని విస్తరించేందుకుప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు . కాగా నేటి వరకు, మలబార్ గ్రూప్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సేవా కార్యక్రమాల కోసం 234 కోట్ల రూపాయలు ఖర్చు చేయపడ్డాయని అన్నారు. ప్రపంచంలోనే ఆరవ అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా నిలిచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, డెలాయిట్ యొక్క గ్లోబల్ ర్యాంకింగ్ ఆఫ్ లగ్జరీ ప్రోడక్ట్స్ 19వ ర్యాంక్ సాధించడమే కాకుండా, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 51,218 కోట్ల వార్షిక రిటైల్ గ్లోబల్ టర్నోవర్తో ఒక మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. కేరళలో ప్రధాన కార్యాలయం కలిగిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కేవలం మూడు దశాబ్దాలలోనే, ప్రపంచ ఆభరణాల పరిశ్రమలో అపూర్వమైన విజయాన్ని సాధించింది. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలో విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్న మలబార్, ఆభరణాల రిటైల్ వ్యాపారంలో గ్లోబల్ లీడర్ గా తమ స్థానాన్ని బలోపేతం చేసుకునే లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాష్ట్రాలలో మరికొన్ని షోరూములను ప్రారంభించడంతో పాటు, మలబార్ గోల్డ్ డైమండ్స్ తన ఉనికిని జార?ండ్, గోవా, అస్సాం, త్రిపుర జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు కూడా విస్తరించాలని యోచిస్తోందని అన్నారు. భారతదేశంతో పాటు యూఏఈ, ఖతార్, కువైట్, ఒమన్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, సింగపూర్, మలేషియా, అమెరికా, కెనడా, బ్రిటన్ మరియు ఆస్ట్రేలియాలో మలబార్ షోరూములను కలిగి ఉందని అత్యాధునిక డిజైన్ స్టూడియో, శిక్షణ కేంద్రం, పరిశోధన మరియు అభివృద్ధి విభాగాన్ని కూడా మలబార్ గోల్డ్ డైమండ్స్ కలిగి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఎర్నెస్ట్ యంగ్, డెలాయిట్, యాక్సెంచర్ ఐబీఎం వంటి కన్సల్టింగ్ సంస్థల సేవలను మలబార్ గ్రూపు ఉపయోగించుకుంటుందని అన్నారు.

# నా ఫోన్ టాపింగ్ చేశారని ఆరోపించిన కేకే మహేందర్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇద్దరు మాజీ సర్పంచులు**



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇద్దరు మాజీ సర్పంచ్లతో పాటు, మున్నూరు శ్వేత కాపు సంఘం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్నూరు శ్వేత కాపు సంఘం అధ్యక్షుడు మేగి దేవయ్యతోపాటు దుమాల మాజీ సర్పంచ్ కదిరి వెంకట శ్రీనివాస్ గౌడ్, రాగట్లపల్లి మాజీ సర్పంచ్ దాసరి మహేందర్ తో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం లో గత పది సంవత్సరాల నుండి ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమాలకు పాల్పడిందన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందని హైదరాబాదులో కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం పొలం బాట పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పొలాలు పట్టుకొని తిరగడం చేతకానితనంగా భావిస్తున్నామన్నారు. వడగండ్ల వాన వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంకా విమర్శించడం వాళ్ల అవివేకానికి నిదర్శనం అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటుతుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తన ఎమ్మెల్యే ఎన్నిక కోసం డబ్బులు పంచనని, మందు పంచనని శపథం చేయగా ఫోన్ టాపింగ్ లో సాక్షాత్తు ఇంటెలిజెన్స్ అధికారి పోలీస్ వాహనాలలో డబ్బులు సరఫరా చేశామని ఒప్పుకోవడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల యువకుడికి అరుదైన సమస్య

- లోపలకు నొక్కుకుపోయిన కుడివైపు ఎదభాగం
- ఊపిరితిత్తులు పనిచేయక.. నడిస్తే ఆయాసం
- సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో సరిచేసిన అమోర్ వైద్యులు
- 9 గంటల పాటు సుదీర్ఘంగా ఆపరేషన్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** పురుషులు అందరికీ ఎద భాగం సమతలంగా ఉంటుంది. కానీ 15 ఏళ్ల యువకుడికి పుట్టుకతోనే ఒక అవకరం ఏర్పడింది. కుడివైపు ఎద భాగం బాగా లోతుకు నొక్కుకుపోయినట్లు ఉంది. దీనివల్ల అటువైపు ఉండే ఊపిరితిత్తులు కూడా లోపలకు నొక్కుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందేది కాదు. కొంతదూరం నడిచినా విపరీతమైన ఆయాసం వచ్చేది. దీంతో అతడు బాగా ఇబ్బంది పడేవాడు. పలు ఆస్పత్రులకు తిరిగినా ఇందులోని సంక్లిష్టత కారణంగా ఎవరూ కేసు తీసుకోవడానికి ఇష్టపడలేదు. చివరకు నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ ఆస్పత్రికి ఆ యువకుడు వచ్చాడు. అతడిని నిశితంగా పరీక్షించి, శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రి ఎండీ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "ఆ యువకుడికి పుట్టుకతోనే సమస్య ఉంది. ఎద భాగం లోపలకు నొక్కుకుపోయి ఉండటం వల్ల ఊపిరితిత్తులు కూడా సరిగా పనిచేయని పరిస్థితి ఏర్పడింది. దీన్ని వైద్య పరిభాషలో పెక్టస్ ఎక్స్కవాటమ్ అంటారు. ఈ సమస్య ఉన్నవారికి ఊపిరితిత్తులు కూడా బాగా లోపలకు నొక్కుకుపోతాయి. సాధారణంగా మనం ఊపిరి పీల్చుకునేటప్పుడు ఎద భాగం ముందుకు వస్తుంది. ఊపిరి విడిచిపెట్టేటప్పుడు అది లోపలకు వెళ్తుంది. కానీ, ఈ కేసులో అలా కాకపోవడం వల్ల అతడికి ఊపిరి కూడా సరిగా అందేది కాదు. ఇందుకు చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ముందుగా అతడి పక్కటెముకలను కత్తిరించి, లోపల అవసరమైన చోట మెటల్ బార్లు, రిబ్ ప్లేట్లు పెట్టాం. ఈ మెటల్ బార్లను పక్కటెముకల్లో రెండోదాని కింద, ఐదో పక్కటెముక కింద పెట్టాల్సి వచ్చింది. రెండు రిబ్ ప్లేట్లను కూడా పెట్టి, వాటిని పక్కటెముకలకు స్క్రూలతో బిగించాం. రెండు ప్రధాన ఫ్లాప్ కవర్లు కూడా పెట్టడం వల్ల ఎద భాగం మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం చెస్ట్ డ్రెయిన్ కూడా పెట్టాం. ఈ మొత్తం శస్త్రచికిత్సకు దాదాపు 9 గంటలకుపైగా సమయం పట్టింది. ఈ శస్త్రచికిత్సలోను, అనంతరం రోగి కోలుకోవడానికి సాయపడినవారిలో ప్రధానంగా డాక్టర్ కె. అరుణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అభినందన్, ఐసీయూ స్పెషలిస్టు డాక్టర్ జె.శ్రీనివాస్, ఎమర్జెన్సీ వైద్య నిపుణుడు డాక్టర్ జయశేఖర్, అనెస్థటిస్టులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మహేష్, ఇంకా ఐసీయూ సిబ్బంది, నర్సులు ఉన్నారు. శస్త్రచికిత్స నుంచి కోలుకున్న తర్వాత రోగికి పల్మనరీ ఫంక్షన్ టెస్టు చేయగా, పూర్తి సంతృప్తికరమైన ఫలితాలు వచ్చాయి. అతడు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవడంతో పాటు తన పనులన్నీ చేసుకోగలుగుతున్నాడు" అని డాక్టర్ కిశోర్ బి.రెడ్డి వివరించారు.

# పోగొట్టుకున్న పర్సును బాధితురాలికి అప్పగిస్తున్న పంజా గుట్ట ట్రాఫిక్ పోలీసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నూజివీడు కు చెందిన ఎస్బిఐ మేనేజర్ మైత్రి హైదరాబాద్ పర్యటన కోసం రాగా పంజాగుట్ట చౌరస్తా లో తన పర్సు పోగొట్టుకున్న ది. విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ కుమార్ గమనించి ఏటీఎం కార్డు ద్వారా ఫోన్ నెంబర్ కనుక్కొని ఆమెకు అప్పగించారు.

# ఓట్లు చీల్చే కుట్రను తిప్పికొట్టాలి

- ఒక్క ఓటూ వృథా కానీయొద్దు: కిషన్ రెడ్డి
- ప్రజలు ఐక్యంగా మోదీ నాయకత్వాన్ని బలపర్చాలి
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు ఓటు వేస్తే మూసీలో వేసినట్టే
- కమలం గుర్తుకు ఓటు వేయండి, అభివృద్ధి బాధ్యత నాదే
- సనత్ నగర్ నియోజకవర్గ జీప్ యాత్రలో కేంద్ర మంత్రి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** సనత్ నగర్ నియోజకవర్గంలో ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు చీల్చే కుట్ర చేస్తాయని ప్రజలు ఐక్యంగా మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి.కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు ఓటు వేస్తే మూసీలో వేసినట్టేనని, ఒక్క ఓటు కూడా వృథా కానీయొద్దని ఆయన సూచించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శుక్రవారం సికింద్రాబాద్ పార్లమెంట్? నియోజకవర్గంలోని నాంపల్లి సెగ్మెంట్ లో జీప్ యాత్ర నిర్వహించారు. మోదీ నాయకత్వమే దేశానికి రక్ష వచ్చే నెల13న జరిగే ఎన్నికల్లో మరోసారి కమలం పార్టీ గుర్తుమీద ఓటు వేసి ప్రధాని మోదీని గెలిపించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. "మోదీ నాయకత్వమే ఈ దేశంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. గత తొమ్మిదన్నరేండ్ల నుంచి అన్ని వర్గాలకు ఆయన అండగా నిలబడ్డారు. మోదీ నాయకత్వమే దేశానికి రక్ష, ఆయనను మరోసారి ప్రధానిని చేయాలి. సికింద్రాబాద్ నుంచి నన్ను మరోసారి ఆశీర్వదించండి. ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా మోదీ హ్యాట్రిక్ విజయం ఖాయం ఆయన తప్పకుండా జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేస్తారు. మన దేశం కోసం, దేశ భవిష్యత్ కోసం మరోసారి కమలం గుర్తుకు ఓటు వేయాలి"అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగుతుంది. కరోనా నుంచి దేశ ప్రజలను కాపాడిన గొప్ప నాయకుడు మోదీ అని కిషన్ రెడ్డి తెలిపారు. "కరోనా కష్టకాలం నుంచి గత మూడు నాలుగు ఏండ్లుగా ఇస్తున్న ఉచిత బియ్యంను మరో ఐదేళ్లు ఇస్తామని మోదీ చెప్పారు. పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తున్నది మోదీ. పొదుపు సంఘాలకు రూ. 20 లక్షల వరకు లోన్లు ఇస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందిస్తున్నారు. మోదీ వచ్చారు కాబట్టే అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగింది. మోదీ లేకపోతే దేశంలో అవినీతి, మజ్లిస్ గుండాయిజం, అరాచకాలు పెరుగుతాయి. దేశం బాగుండాలంటే మోదీని గెలిపించాలి. ఇక్కడ మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ఎవరు అభివృద్ధిని ఆపినా ఆగదు. నేను అభివృద్ధి చేస్తాను"అని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ముదిరాజ్ కుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్** తెలంగాణ ముదిరాజ్ జేఏసీ జనరల్ సెక్రెటరీ భీమ లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ముదిరాజ్ కుల సమస్యలు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వీలైనంత సమస్యలను పరిష్కరిస్తామని అదేవిధంగా ఈ ఎన్నికల తర్వాత నామినేటెడ్ పదవుల్లో కూడా మంచి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పడం జరిగింది తదనంతరం ముదిరాజ్ జెఏసి నాయకులు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కన్వీనర్ లక్ష్మీనారాయణ ముదిరాజ్ వైస్ చైర్మన్ సుధాకర్ ముదిరాజ్ జనరల్ సెక్రెటరీ బీమా లక్ష్మణ్ ముదిరాజ్ మహిళా కన్వీనర్ పుష్పలత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ సంచలన కామెంట్స్

**వరంగల్** బీజేపీ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య మతంపై హాట్ కామెంట్స్ చేసారు. ఎస్సి రిజర్వేషన్ లో మహ్మద్ కావ్య నాజీరుల్లా ఎలా పోటీ చేస్తారు.. గుంటూరుకు చెందిన మహ్మద్ కావ్య నాజీరుల్లా కు వరంగల్ కు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. గుంటూరు కోడలు కావాలా... ఓరుగల్లు కొడుకు కావాలా అని అడిగారు. వరంగల్ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఎలుగుబంటి హల్ చల్

**పలాస** పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలం టీ గడూరు గ్రామం జీడి తోటలో ఓ ఎలుగుబంటి హల్చల్ చేసింది. ఎలుగుబంటిని చూసిన రైతులు భయాందోళనతో గ్రామంలోకి పరుగులు తీయగా, యువకులు కేకలు వేయడంతో ఎలుగుబంటి నెమ్మదిగా జారుకుంది.రైతులు ఎలుగుబంట్లు నుండి రక్షణ కల్పించాలని ఆటవీశాఖాధికారులను కోరుతున్నారు.

# బద్వేల్‌లో కూటమి తరపున ఎన్నికల ప్రచారం

**బద్వేలు** బద్వేలు మున్సిపాలిటీ చెన్నంపల్లె గ్రామంలో శుక్రవారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య తరపున నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు

కూటమి బిజెపి అభ్యర్థి రోశయ్య కమలం గుర్తుపై ఓట్లు వేయాలని వారు ఓటర్లను కోరారు తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకట సుబ్బారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలు ఇచ్చారు మే 13వ తేదీ జరిగే పోలింగ్లో కమలం గుర్తుపై ఓట్లు వెయ్యాలని వారు కోరారు

# ఉపాధి పనులు తనిఖీ చేసిన ఏపీఓ వెంకటేశ్వర్లు

**పత్తికొండ** పత్తికొండ మండల పరిధిలోని హోసూరు గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమలేష్ ఆధ్వర్యంలో ఏపిఓ వెంకటేశ్వర్లు , టెక్నికల్ అసిస్టెంట్ హేమ్ల నాయక్ లు ఉపాధి పనులను తనిఖీలు చేసి ఉపాధి పనుల గురించి కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం గురించి ఉపాధి కూలీలతో ఏపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కొక్క వ్యక్తి ఒక మీటర్ లోతు, ఒక మిటర్ వెడల్పు, ఒక మీటర్ పొడవు కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయలు కనీస వేతనం పడుతుందని దీనిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు పని ప్రదేశంలో ఉదయం ఆరు గంటల కు మొదటిసారిగా హాజరు తీసుకొని, నాలుగు గంటల సమయం తర్వాత రెండోసారి హాజరు తీసుకుని, పని ప్రదేశంలోనే నాలుగు గంటల సమయం కేటాయించాలని తెలియజేశారు.. ప్రతి ఒక్క కుటుంబానికి పనులు కల్పిస్తామని తెలియజేశారు.ప్రతి ఒక్క కూలి తప్పకుండా కనీస వేతనం పొందే విధంగా మేటీలు కూలీలకు అవగాహన కల్పించి వారి ద్వారా పనులు జరిపించాలని తెలియజేశారు..

# మూడు పార్టీల నేతలు చర్చలు

**విజయవాడ :** టీడీపీ అధినేత చంద్రబాబుతో కూటమి నేతలు భేటీ అయ్యారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి , ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జి సిద్దార్థ్ నాథ్ సింగ్, బీజేపీ నేతలు అరుణ్ సింగ్, ఇతర సీనియర్ నేతలు ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబుతో భేటీ అయ్యారు. మరోవైపు, కోయంబత్తూరు పర్యటన ముగించుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సైతం ఈ భేటీకి హాజరయ్యారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రచార శైలి, భవిష్యత్ కార్యాచరణ, క్షేత్ర స్థాయి పరిస్థితులపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అంతకు ముందు పవన్ కల్యాణ్, పురంధేశ్వరి, బీజేపీ నేతలకు చంద్రబాబు ఘన స్వాగతం పలికారు.

దీంతో పాటు అనపర్తి, ఉండి తదితర స్థానాలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అలాగే, పొత్తు నేపథ్యంలో ఇప్పటికే స్థానాలు ఫైనల్ కాగా.. పరస్పరం మార్పు కోరుకుంటున్న కొన్ని స్థానాలపైనా ఈ భేటీలో చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అటు, ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నారు. 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర' పేరుతో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలోని నియోజకవర్గాల్లో పర్యటనలు కొనసాగుతాయి. కదిరిలో శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం యాత్రను ప్రారంభిస్తారు. బస్సు యాత్ర ఏప్రిల్ 13న శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో, ఏప్రిల్ 14న బనగానపల్లె, ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల్లో యాత్ర సాగనుంది.

ఏప్రిల్ 15న పాణ్యం, నందికొట్కూరు, కర్నూలు, ఏప్రిల్ 16న కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో బాలకృష్ణ పర్యటించనున్నారు. ఈ నెల 17న పత్తికొండ, ఆలూరు, రాయదుర్గ్ ప్రాంతాల్లోనూ పర్యటిస్తారు. మూడోసారి హిందూపురం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్నారు బాలకృష్ణ. 1985 నుంచి ఎన్టీఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న హిందూపురం నుంచి హ్యాట్రిక్ ఖాయమని బాలకృష్ణ అంచనా వేసుకుంటున్నారు.

బాలకృష్ణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసే అవకాశం ఉంది. ఈ నెల 25 నుంచి ఉత్తరాంధ్రలో చేపట్టనున్న ప్రచారంలో ఆయన పాల్గొననున్నారు. 19వ తేదీన హిందూపురంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు. హిందూపురంలో బాలకృష్ణను ఓడించడానికి ఇంఛార్జీ మంత్రి పెద్దిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఆయన హిందూపురంలో వైసీపీని గెలిపించడాన్ని సవాల్ గా తీసుకున్నారు. టీడీపీకి బలమైన ఓటు బ్యాంక్ ఉన్న హిందూపురం పట్టణం, చిలమత్తూరు మండలాల్లో టీడీపీ నేతల్ని చేర్చుకుంటున్నారు.హిందూపురం నియోజకవర్గంటీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ ఓటమన్నది లేకుండా ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులు ఇక్కడి నుంచి పోటీ చేసి గెలుపొంది అసెంబ్లీకి వెళ్లారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు హిందూపురం నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన తర్వాత నందమూరి హరికృష్ణ కూడా ఎమ్మెల్యేగా ఇక్కడి నుంచి గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ రెండుసార్లు గెలిచారు. బాలకృష్ణ కూటమికి స్టార్ క్యాంపెయినర్ కావడంతో మూడు పార్టీల తరపున ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయి.

# పేకాటరాయుళ్లు అరెస్టు
## 2.71 లక్షలుస్వాధీనం



**హైదరాబాద్** పేకాట ఆడుతున్న 9 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు. 2.71 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రనాయక్ తండా లోని ఓ అపార్ట్మెంట్ లో నిందితులు అక్రమంగా పేకాట ఆడుతున్ఆరు. పక్క సమాచారం తో మాదాపూర్ దాడులు జరిపారు. నిర్వాహకుడు ముద్దాల వెంకట కృష్ణారావు తో మొత్తం 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి 2.71 లక్షల నగదు,09 మొబైల్ ఫోన్ లు,02 సెట్ల ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. ....

# రైతులకు మద్దతు ధర దక్కడంలేదు

**హైదరాబాద్** ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఎం .శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ఈ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇవ్వక పోగా మద్దతు ధర కూడా దక్కనివ్వడం లేదు. రైతులు క్వింటాల్ కు 1500 రూపాయల చొప్పున అమ్ముకుంటున్నారు. జనగామ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 193 అయితే కొనుగోలు చేసింది 440 మెట్రిక్ టన్నులు మాత్రమే. మార్కెట్ యార్డ్ కు 4వేల మెట్రిక్ టన్నులు వచ్చింది ..అక్కడ కేవలం 1530 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు ..మద్దతు ధరకు 700 రూపాయలకు తక్కువగా వ్యాపారులు దళారులు కొంటున్నారు. రైతులతో కలిసి అధికారులను నిలదీస్తే మొదట తక్కువ ధరకు కొనడం లేదని అధికారులు బుకాయించారు. వ్యవహారం సీఎం దాకా వెళ్లినా రైతులకు అదనంగా లభించింది 30 రూపాయలు మాత్రమే. దళారుల చేతుల్లోకి మార్కెట్లు వెళ్లిపోయాయి. సీఎం మంత్రులు రైతులను పట్టించుకోవడం లేదు. 500 రూపాయలు బోనస్ ఇచ్చి 2500 రూపాయలకు వడ్లను కొంటామని రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఎన్నో సార్లు చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు ..మద్దతు ధర కూడా రాని పరిస్థితుల్లో రేవంత్ ,భట్టి విక్రమార్క ఏం చేస్తున్నారు ? .రైతు బంధు ,రుణ మాఫీ లపై ఈ ప్రభుత్వం మోసం చేసింది కనుకే రైతులకు రేవంత్ ప్రభుత్వం పై విశ్వాసం పోయింది ..అందుకే కొనుగోలు కేంద్రాలకు కాకుండా దళారుల దగ్గరికి ధాన్యం తీసుకెళ్తున్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వడ్లను తక్కువ ధరకు అమ్ముకున్న రైతులకు నష్ట పోయిన మొత్తాన్ని వారి అకౌంట్లలో వేయాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పినట్టు మద్దతు ధరకు అదనంగా 500 బోనస్ చెల్లించాలి. సీఎం రేవంత్ జనగామ ఘటన పై అధికారులను ప్రశంసిస్తున్నారు ..కేవలం 30 రూపాయలు పెంచి 1560 రూపాయలకు వడ్లను కొన్నందుకు సీఎం వారిని ప్రశంసిస్తున్నారా ? సీఎం ఆదేశాల తర్వాత కూడా రైతులు 700 రూపాయలు క్వింటాల్ కు నష్టపోతున్నారని అన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం బాలరాజును
## అడ్డుకున్న గ్రామస్థులు

**ఏలూరు** పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకి నిరసన సెగ తగిలింది. టి. నరసాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో ప్రచారంలో భంగపాటుజరిగింది. వైసీపీ ఎమ్మెల్యే బాలరాజు ను గ్రామంలోకి గ్రామస్తులు అనుమతించలేదు. నాలుగో సారి ఎమ్మెల్యే గా ఉన్న బాలరాజు, ప్రస్తుతం బాలరాజు సతీమణి రాజ్యలక్ష్మి వైసీపీ నుండి పోటీ చేస్తున్నారు. మీ హయాంలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని నిలదీసార. గత ఎన్నికల సమయంలో వచ్చి, ఇప్పటి వరకు ఎందుకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక నాయకులు ఎంత బ్రతిమాలాడినా గ్రామస్తులు శాంతించలేదు. చేసిది లేక పలువురు వైసీపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి, గ్రామంలో తిరగకుండానే ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి వెళ్ళిపోయారు.

# వైసీపీకి షాక్ ఇచ్చిన
# వాలంటరీలు

**నెల్లూరు** అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వాలంటరీ వ్యవస్థ పట్టుకొమ్మ లాంటిది. నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ఊటుకూరు పంచాయతీకి చెందిన 40 మంది వాలంటరీలు ప్రతిపక్ష టీడీపీకి మద్దతు పలికారు.

నెల్లూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో 40 మంది వాలంటరీలు టిడిపిలో చేరారు.వాలంటరీలకు వేమిరెడ్డి దంపతులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోవూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. అధికార వైసీపీ నేతల అరాచకాలు తట్టుకోలేక వాలంటరీలు టిడిపిలో చేరారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం ప్రజల కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థకు 10000 గౌరవ వేతనం అందిస్తాం అనడం వాలంటరీ వ్యవస్థలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేసే ప్రతి ఒక్కరికి ప్రజాసేవతోనే సమాధానం చెబుతామన్నారు.

# ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి
### - ప్రజల్లోనే ఉంటా ప్రజల కోసం పని చేస్తా

**కడప** పులివెందుల లో ని వైయస్సార్ ఆడిటోరియంలో బలిజ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని బలిజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ బలిజలకు 31 ఎమ్మెల్యే 5 ఎంపీ స్థానాలు ఇచ్చామని, బలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గడచిన 16 నెలలుగా వర్షాలు పడలేదని గండికోట, చిత్రావతి, పైడిపాలెం, కార్యకర్తలు ప్రాజెక్టులను నీళ్ల పుష్కలంగా నింపినందు వల్లనే ప్రస్తుతం రైతులకు తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని అన్నారు.

2014 లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, జనసేన, బిజెపి, కూటమి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్క హామీని విస్మరించారని అన్నారు.

చంద్రబాబు నాయుడు కు ధైర్యం సరిపోలేదని 2014 లో ఇచ్చినటువంటి అబద్ధపు హామీలను మళ్లీ ఇస్తున్నారని అధికారం కోసం చంద్రబాబు నాయుడు దిగజారిపోతారని మా కుటుంబం లో కూడా చీలికలు తెచ్చారని ఎంత ద్వేషంతో వాళ్లు మాట్లాడుతున్నారో చూడాలని, వైఎస్ భాస్కర్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి, ఎలాంటి వాడో ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసని అన్నారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని గడచిన మూడేళ్లుగా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టినప్పటికీ చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో ఉన్నామని అన్నారు. ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.... ప్రజల్లోనే ఉంటా ప్రజల కోసం పని చేస్తా అన్నారు. .

# రామరాజు కార్యకర్తలు ఆందోళన

**అమలాపురం :** అమలాపురంలో ఉండి కార్యకర్తలు నాయకులతో చంద్రబాబు సమావేశం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ఒక నిర్ణయం వెల్లడిస్తానని చంద్రబా అన్నట్లు సమాచారం. కార్యకర్తలను పిలిపించుకొని కార్యకర్తలతో మాట్లాడని చంద్రబాబు అంటూ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐదేళ్లపాటు పార్టీలో పని చేసిన కార్యకర్తలకు రెండు నిమిషాలు కూడా మాట్లాడలేని చంద్రబాబు అంటూ కార్యకర్తలు మండిపడ్డారు. ఐదేళ్లపాటు వైసీపీ వాళ్లు కొడితే కొట్టించుకున్నాం ఇక్కడ ఒక నిమిషం కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ఉండి నియోజవర్గంలో జరుగుతున్న సమస్యలు చెప్పుకోవడానికి వస్తే మాట్లాడే అవకాశం చంద్రబాబు ఇవ్వలేదు . ఎట్టి పరిస్థితుల్లోనూ రామరాజుకు మాత్రమే టికెట్ ఇవ్వాలని అన్నారు. రామరాజుకి టిక్కెట్ ఇస్తేనే మేమంతా కలిసి పని చేస్తాం వేరే వాళ్ళకి టిక్కెట్ ఇస్తే పనిచేయమని తెగేసి చెప్పారు.

# అవినీతి విచారణ నివేదికలను
# దాచి పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్** గత ప్రభుత్వంలో జరిగిని అవినీతికి సంబందించిన విచారణ నివేదికలు ఎందుకు బహిర్గతం కావడం లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మీడియా ఇంఛార్జి ఎన్వీ సుభాష్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం చేసిన తప్పులపై విచారణకు ఆదేశాలు జారీ చేస్తామని పలుమార్లు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. వీటిలో ప్రముఖమైనవి ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, ఫోన్ టాపింగ్ లాంటివాటి కి సంబందించిన విచారణ పారదర్శకంగా జరిపి ఎటువంటి దాపరికం లేకుండా వాటిని పబ్లిక్ డొమైన్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. వీటిని రహస్యంగా ఉంచడంతో పలు అనుమానాలకు తావిస్తోందని సందేహం వ్యక్తం చేయడం జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కు సంబంధించి జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ విభాగం, కేంద్రంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా ఒక నివేదిక సమర్పించింది. ఈ రెండు నివేదికలు కూడా గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను, లోపాలను బట్టబయలు చేయడంతో పాటు అసలు ఏం జరిగిందని అంశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే ఈ నివేదికలు ఏవి కూడా పబ్లిక్ డోమైన్ లో పెట్టడకుండా రహస్యంగానే ఉంచుతోందని ఆరోపించారు.

తాము అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని, గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదలబోమని పదేపదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటనలు చేశారు. అయితే మేడిగడ్డ, ఫోన్ టాపింగ్ విషయంలో అధికారులను బాధ్యులను చేసే ప్రయత్నం చేస్తున్నారు కానీ, వీటి వెనక ఉన్న బీఆర్ఎస్ నాయకుల గురించి ఒక్క మాటకూడా మాట్లాడడం లేదు. అంతేకాదు ఈ విచారణ వ్యవహారం మొత్తం బయటకు వస్తే అది ఎవరి పీకలకు చుట్టుకుంటుందో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులకు అవగాహన ఉండి ఉంటుంది. అందుకే దీనిని పబ్లిక్ డొమైన్లో పెట్టడం లేదేమోనన్న అనుమానం వ్యక్తం అవుతొందని అన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో
# చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్

**శ్రీశైలం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఈవో ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా కుటుంబసభ్యులతో వచ్చారు. అయనకు ఆలయ ఈ.ఓ ఎస్వి నాగేశ్వరరావు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ కుటుంబ సభ్యులను ఆలయ ఈవో శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల చిత్ర పటం తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

# కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన సబిత



**రంగారెడ్డి** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా రేపు సాయంత్రం 4 గంటలకు చేవెళ్ల ఫరా ఇంజనీరింగ్ కళాశాల మైదానం లో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు .ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం లో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి .మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ,శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తదితర నాయకులు సభా ప్రాంగణం కలియతిరుగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు .

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**తిరుపతి :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్వ జ్ఞానమిదే. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది.

# మొదటి విడత ఈవిఎం, వివిప్యాట్స్
# ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి

**తిరుపతి :** మొదటి విడత ఈవిఎం, వివిప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తి అయిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఈవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టి పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ వారు ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అసెంబ్లీ కి సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించిన కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్, వివి పాట్ లు ఔఎఅ సాఫ్ట్ వేర్ నందు ఆన్లైన్ ద్వారా చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, చంద్రముని, కిరణ్ కుమార్, రామ్మోహన్, నరసింహులు తదితర అధికారులు, టిడిపి నుండి మనోహరాచారి, వైఎస్ఆర్సిపి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ డబ్బులు కోసం..
# సజీవ దహనమైనట్టు కనిపించిన ఫారూఖ్

**కర్నూలు :** సినిమాల్లో మర్డర్ మిస్టరీలను మించిన స్టోరీ ఇది. నంద్యాల జిల్లాలో జరిగింది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కక్కుర్తిపడి బుక్ అయ్యాడు. పాములపాడుకు చెందిన వ్యక్తి ప్రముఖ దర్శకుడు కాకపోయినా అంతకంటే మించి హాలీవుడ్ తరహాలో ఓ మర్డర్ కు ప్లాన్ చేసి అడ్డంగా దొరికిపోయాడు. తానే సజీవ దహనం అయినట్లు అందరినీ నమ్మించి చివరకు ఓ అమాయకుడిని సజీవ దహనం చేసిన సంఘటన నంద్యాల జిల్లాలో వెలుగు చూసింది.నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలోని ఏకే ట్రేడర్స్ ధాన్యం నిలువచేసిన మినీ గోదాంలో నిర్వహిస్తున్నాడు. ఉన్నట్టుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మార్చి 1వ తారీకు రాత్రి గోదాం దగ్ధమైంది. ఇది సాధారణ విషయంగా భావించిన ప్రజలు, పోలీసులు మంటలు చల్లార్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో గోదాములో పూర్తిగా కాలిపోయి సజీవ దహనమైన ఓ పురుషుని మృతదేహం బయటపడింది. దీంతో ఏకే ట్రేడర్స్ యజమాని వద్ద ఫారుక్ భాషా మంటల్లో సజీవ దహనం అయ్యాడని కుటుంబ సభ్యులు రోదించారు. పోస్టుమార్టం అనంతరం రాత్రికి రాత్రి మృతదేహాన్ని సమీప ఈద్గా లోని శ్మశాన వాటికలో పూడ్చి వేసి చేతులు దులుపుకున్నారు.అయితే అక్కడ ఓ ట్వి?స్ట్ వెలుగులోకి వచ్చింది. ఏప్రిల్ ఒకటవ తేదీ రాత్రి సజీవ దహనమైన వద్ద ఫారుక్ భాషా కాకినాడలో ప్రత్యక్షమయ్యాడు. చనిపోయాడనుకున్న వ్యక్తి కళ్ళముందు కనిపించడంతో పాములపాడులోని కొందరు పలకరించే ప్రయత్నం చేయగా పారిపోయినట్లు సమాచారం. ఈ విషయం పాములపాడులోని వీరి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలిసింది. దీంతో పలు సందేహాలు వ్యక్తం అయ్యాయి. గోదాంలో సజీవ దహనమైన వ్యక్తి ఎవరు అనేది మిస్టరీగా మారింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు.సజీవ దహనం మిస్టరీ కేసు కొత్త మలుపు తిరిగింది. కాకినాడలో ప్రత్యక్షంగా ఫారూఖ్ భాషాను చూసామని పాములపాడు లోని కొందరు బహిరంగంగా వారి కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చారు. దీంతో కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు అసలు గుట్టరట్టు చేశారు. ఏకే ట్రేడర్స్ యజమాని వద్ద ఫారూఖ్ భాషా అప్పులు చేసి ఆర్థికంగా నష్టపోయాడు. అప్పుల నుంచి బయటపడేందుకు తనకు తానుగా సజీవ దహనం అయ్యానని నాటకానికి తెర లేపాడు. ఇందులో భాగంగానే మండల కేంద్రం పాములపాడుకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెలిమిళ్ళ గ్రామంలో ప్రతాప్ను ఎంచుకున్నాడు బాషా. గత కొంతకాలంగా ప్రతాప్ ఆరోగ్యం బాగులేదు. కాస్త మతిస్థిమితం కోల్పోయి పాములపాడులో తిరిగేవాడు. మతిస్థిమితం లేని ప్రతాప్ను గోదాము వద్దకు తీసుకువచ్చి మద్యంలో విషపూరిత గుళికలు కలిపి తాగించాడు బాషా. గోదాములోకి తీసుకువెళ్లి, పెట్రోల్ పోసి అంటించి అదృశ్యం అయ్యాడని పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన పక్కా ఆధారాలు కూడా సేకరించారు. ఒకటో తేదీ రాత్రి వద్ద ఫారుక్ భాషా స్థానిక పెట్రోల్ బంకు వద్ద బాటిల్లో పెట్రోలు నింపుకొని తీసుకు వెళ్తున్న దృశ్యాలు అక్కడి సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి.ఈ సంఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పాములపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. సజీవ దహనమైన వ్యక్తిని ముస్లిం సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేయకుండా రాత్రికి రాత్రి గోనెపట్టలో చుట్టుకుని పోయి పూడ్చి పెట్టారని స్థానికులు చెబుతున్నారు. నడుముకు మొలతాడు ఉందని, వీటి ఆధారంగా సజీవ దహనమైన వ్యక్తి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వద్ద ఫరూక్ భాషాగా ఎలా నిర్ధారిస్తారని ఆ మతానికి చెందిన మత పెద్దలే చెప్పారన్నారు. పోలీసులు సేకరించిన మృతదేహంపై ఉన్న దుస్తులు తన భర్త వేనని మృతుడు ప్రతాప్ భార్య నిర్ధారించింది. కాగా ఘటనకు సంబంధించి దర్యాప్తు చేపట్టిన పోలీసలు.. నిందితుడు ఫారుక్ భాషా కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు

# శోభాయాత్రకు కండిషన్స్ అప్లై

**హైదరాబాద్ :** శ్రీ రామ నవమి శోభ యాత్ర దృష్ట్యా మంగళ్ హాట్?లో అన్ని ప్రభుత్వ విభాగాలతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.. పోలీసుల అధికారులు, జిహెచ్ఎంసీ, విద్యుత్, వాటర్వర్క్స్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శోభాయాత్ర నిర్వాహకులకు పలు సూచనలు చేసారు పోలీసులు. శ్రీరామనవమి శోభాయాత్ర ఈనెల 17న సీతారాం భాగ్ నుండి ప్రారంభమవుతుంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా రాత్రి 10 లోపు శోభాయాత్ర పూర్తి చేయాలి అని కోరుతున్నారు పోలీసులు. కళ్యాణం 10 గంటల సమయానికి పూర్తి చేసి శోభాయాత్ర ప్రారంభం చేస్తే త్వరగా పూర్తి చేయొచ్చు అని సూచించారు. ఈ సందర్భంగా విగ్రహాల ఊరేగింపుకు పెద్ద టస్కర్ వాహనాలు వినియోగించొద్దు అని సూచించారు.శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనలో ఇతర వర్గాలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా ప్రసాదాల వితరణ కేంద్రాలు వల్ల కూడా శోభాయాత్ర ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుంది కావున ప్రసాదాల వితరణ కేంద్రాలు జిగ్జాగ్ ఏరియాలో పెట్టుకోవాలని సూచించారు. ఊరేగింపుకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా డయాస్?లు వేసుకోవాలన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలానే భక్తులు సహకరించాలి అని పోలీసులు చెప్తున్నారు.శ్రీరాముడి శోభాయాత్రలో పొలిటికల్ స్పీచ్ ఉండకూడదు అని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు ప్రదర్శించకూడదన్నారు. శోభాయాత్రలో వాహనాల సంఖ్య తక్కువగా ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొత్తం 6.8 కిలోమీటర్ల వరకు శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొనే వారే ట్రాఫిక్?కు అంతరాయం కలిగిస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశంలోనే వాహనాల పార్కింగ్ చేయాలని సూచించారు సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి. విజయవంతంగా శ్రీ రామ నవమి శోభయాత్ర జరుపుకోవాలన్నారు.

# బెంగాల్‌లో దొరికిన
# రామేశ్వరం పేలుళ్ల నిందితులు

**బెంగాల్ :** బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో బాంబ్ పేలుళ్లకు సంబంధించి ప్రధాన సూత్రదారిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ పశ్చిమ బెంగాల్‌లో అరెస్ట్ చేసింది. పరారీలో ఉన్న నిందితులను కోల్‌కతాలోని వారి రహస్య స్థావరం నుంచి పట్టుకున్నారు. నిందితుడు కేఫ్‌లో ముస్సావీర్ హుస్సేన్ షాజిద్ ఐఈడీ బాంబ్‌ను అమర్చాడు. కేఫ్ బాంబ్ పేలుళ్ల వెనుక మాస్టర్‌మైండ్, అమలులో అబ్దుల్ మదీన్ తాహా ఉన్నట్లు ఎన్‌ఐఏ అధికారులు గుర్తించారు. వీరిద్దరూ 2020నాటి టెర్రరిజం కేసులో ఇప్పటికే నిందితులుగా ఉన్నారు.

ఐఎస్‌ఐఎస్, అల్ హింద్ ఉగ్రమూకతో అబ్దుల్ మదీన్‌కు సంబంధాలు ఉన్నట్లు ఎన్‌ఐఏస్ పేర్కొంది. అయితే వీరు నకిలీ గుర్తింపుతో ఇన్నాళ్లు దక్కున్నట్లు ఎన్‌ఐఏ చెబుతోంది. పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన కేంద్ర నిఘా సంస్థలు, పోలీసుల మధ్య జరిగిన సమన్వయ చర్యలో నిందితులను పట్టుకున్నట్లు ఔఎం ఒక ప్రకటనలో తెలిపింది. షాజిబ్, తాహా ఇద్దరూ విదేశీ హ్యాండ్లర్ నుంచి నిరంతరం సూచనలను స్వీకరిస్తున్నట్లు సమాచారం. ఈ అరెస్టులతో కర్ణాటకతో సహా పలు రాష్ట్రాల్లో విస్తరించిన స్లీపర్ సెల్ మాడ్యూల్‌ను బహిర్గతం చేసే అవకాశం ఉంది.పేలుడు తర్వాత షాజీబ్ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) బస్సులో గోరగుంటెపాళ్యకు వెళ్లాడు.

అక్కడి నుంచి స్టేషన్ బస్సులో తుమకూరు వెళ్లాడు. నిందితులు బస్సులు మారుస్తూ బళ్లారి మీదుగా కలబురగికి వెళ్లాడు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు చేరుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి షాజిబ్ ఒడిశా మీదుగా కోల్‌కతా చేరుకున్నాడు. మరోవైపు అబ్దుల్ మతీన్ తాహా కూడా వేరే మార్గంలో తమిళనాడు మీదుగా కోల్‌కతా వెళ్లాడు. ఇద్దరూ ఒకరితో ఒకరు ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటూ కోల్‌కతాలో కలుసుకున్నారు. వీరిద్దరూ కోల్‌కతా వదిలి వెళ్లేందుకు ప్లాన్ చేస్తుండగా ఎన్‌ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఏడాది మార్చి 29న ఉగ్రవాద నిరోధక సంస్థ ఇద్దరు నిందితుల ఫొటోలు, వివరాలను విడుదల చేసింది. వీరి ఆచూకీ తెలిపిన వారికి రూ.10 లక్షల రివార్డును కూడా ప్రకటించింది. షాజిబ్ తన పేరును 'మహమ్మద్ జునేద్ సయ్యద్'గా మార్చుకోగా.. తాహా హిందూ నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి విఘ్నేష్ పేరుతో నకిలీ ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నట్లు ఏజెన్సీ తెలిపింది. వీరికి లాజిస్టిక్స్ అందించిన నిందితుడు చిక్కమగళూరు నివాసి ముజమ్మిల్ షరీఫ్‌ను గత నెలలో ఎన్‌ఐఏ అరెస్టు చేసింది.

# ఎర్రవెల్లి ఫామ్ హౌస్ దగ్గర ఉద్రిక్తత

**గజ్వేల్** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. గజ్వేల్ కు చెందిన డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు ఫామ్ హౌస్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. లక్కీ డ్రాలో 1,100 మంది పేర్లను తీశారని వీరిలో ఒక్కరికి కూడా ఇంత వరకు డబుల్ బెడ్రూమ్ ఇంటిని అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు, ఒంటేరులను కలిసినా ప్రయోజనం లేకపోయిందని చెప్పారు.

అధికారుల చుట్టూ కాళ్లు అరిగిపోయేలా తిరిగామని? ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లో ఉన్న తాము ఏం పాపం చేసుకున్నామని ప్రశ్నించారు. తాము ఇక్కడకు వచ్చి ఎంతో సేపు అవుతున్నా కెసిఆర్ నుంచి కనీస స్పందన కూడా రాలేదని చెప్పారు. గేట్ వద్ద ఉన్న తమకు ఫామ్ హౌస్ లోపల నుంచి ఫోన్ కాల్ కూడా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రేవంత్‌ను బలపరుస్తున్న విపక్షాల రాజకీయం

పడగొట్టబోమని మానవ బాంబులు రేవంత్ పక్కన నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు అంటూ ఉంటారు. వారిద్దరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బీజేపీ కూడా అవే ఆరోపణలు చేయడం ప్రారంభించింది. తాను షిండే అవుతానంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీజేపీని సంప్రదించారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఈ వ్యాఖ్యలతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉలిక్కి పడ్డారు. తనపై కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డిలో విశ్వాసం తగ్గిపోతే అనుమానం పెరిగితే మొదటికే మోసం వస్తుందని ఆయన ఈ విమర్శలపై ఘాటుగా స్పందించారు. మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటారని ప్రకటించారు. నిజానికి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయితేనే కోమటిరెడ్డి భరించలేకపోయారు. కానీ ఇప్పుడు ఏకంగా మరో పదేళ్ల పాటు ఆయనే సీఎంగా ఉంటారని ఆయన నోటితోనే చెప్పాల్సి వచ్చింది. దానికి కారణం బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆయన కాంగ్రెస్ పార్టీని చీల్చుతారంటూ చేసిన విమర్శలే. ఓ రకంగా ఇప్పుడు కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డికి ప్రత్యర్థులు కూడా లేని పరిస్థితి ఏర్పడింది.

### హైకమాండ్ వద్ద పలుకుబడి - పార్టీపై పట్టు

బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలు, బెదిరింపులను తనకు అనుకూలంగా మల్చుకుంటున్న రేవంత్ రెడ్డి క్రమంగా తన స్థానాన్ని బలపర్చుకుంటున్నారన్నది స్పష్టంగా కనిపిస్తున్న రాజకీయ సన్నివేశం. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సీట్లు సాధిస్తే ఆయన మరింత బలపడతారు. పార్టీ హైకమాండ్ వద్ద పలుకుబడి పెంచుకుంటారు. తెలంగాణ కాంగ్రెస్ లో పట్టు బిగిస్తారు. అంతే కాదు బీఆర్ఎస్ ఎల్పీని ఆయన విలీనం చేసుకుంటారు. అంటే రేవంత్ రెడ్డి అదికారానికి తర్వాత ఎంత ప్రయత్నించినా కనీస గండం కూడా తెచ్చి పెట్టలేరు. ఎలా చూసినా బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలు రేవంత్ రెడ్డిని మరింతగా బలపరుస్తున్నాయి.

## అంబేడ్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు

ఆయన దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని బలహీనపరిచేందుకు విపక్ష కూటమి ఇండియా ప్రయత్నాలు చేస్తోందంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఇక తమ ప్రభుత్వానికి రాజ్యాంగమే సర్వస్వమని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేసే ప్రయత్నం గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిందని మండిపడ్డారు. ఇప్పుడు అదే పేరుతో తమ ప్రభుత్వంపై ఎదురు దాడి చేస్తోందని కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అణు నిరాయుధీకరణ గురించి విపక్షాలు మాట్లాడటం హాస్యాస్పదం అని పేర్కొన్నారు. పక్కనే ఉన్న దేశాలు అణ్వాయుధాలు కలిగి ఉండగా అణు నిరాయుధీకారణ గురించి మాట్లాడుతారా అంటూ ప్రశ్నించారు. ఎవరి ఆదేశాలతో ప్రతిపక్ష కూటమి పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీని ప్రధాని మోదీ ప్రశ్నించారు. అయితే రాజ్యాంగం మార్పు గురించి బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారాయి. రాజ్యాంగంలో మార్పులు చేయాలంటే పార్లమెంటులో బీజేపీకి భారీ మెజార్టీ రావాలని అనంతకుమార్ హెగ్డే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. అయితే అనంత కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని దిద్దుబాటు చేసుకునే ప్రయత్నాలు బీజేపీ చేసినప్పటికీ రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు వాటినే ప్రధానంగా ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తున్నాయి. ఇక ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు అనంతకుమార్ హెగ్డేకు బీజేపీ టికెట్ నిరాకరించడం గమనార్హం.

## మళ్లీ అదే ముగ్గురు,ఓటేస్తే సంక్షేమం వద్దన్నట్లే

ఆయనకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేనన్నారు. గతంలో సింగపూర్ ను మించి అభివృద్ధి చేస్తానని, ప్రతీ గ్రామంలో ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారని, జిల్లాకో హైటెక్ సిటీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారని, కానీ వచ్చాయా అని అడిగారు. కానీ అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారని, వారిని నమ్మొద్దన్నారు. ప్రజలే తన స్టార్ క్యాంపెయినర్లనీ, ఇంటింటికీ వెళ్లి బాబు చేసిన మోసాలు వివరించాలని జగన్ కోరారు. ప్రస్తుతం ఉన్న పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పాలని సూచించారు. వాలంటీర్లు తిరిగి మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలన్నారు. జగన్ కు ఓటేయడం అంటే మంచిని కొనసాగించడమే అని జగన్ తెలిపారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎన్డీయే కూటమి పార్టీలను ఓడించాలన్నారు.

## వరంగల్‌లో కేసీఆర్ వ్యూహం

మరో అభ్యర్థిని ప్రకటించటం అనివార్యంగా మారగా గులాబీ బాస్ కేసీఆర్ కసరత్తు చేసి చివరికి క్యాండిడేట్‌ను అనౌన్స్ చేశారు. చివరి నిమిషంలో కొత్త పేరును ప్రకటించారు కేసీఆర్. వరంగల్ జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ పేరును గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. మొదటి నుంచి వరంగల్ టికెట్ స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు ఇవ్వనున్నారంటూ ప్రచారం జరిగింది. రాజయ్యకు కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి సైతం పిలుపు వచ్చిందని కూడా వార్తలు వెలువడ్డాయి. కానీ, చివరి నిమిషంలో ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో మార్పు చోటుచేసుకుంది. అయితే శుక్రవారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ పేరును గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. దీంతో తాటికొండ రాజయ్యకు నిరాశే ఎదురైంది. అయితే 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా ఉన్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలు ఏకగ్రీవంగా ఆమోదించటంతో అతని పేరునే కేసీఆర్ ఖరారు చేశారు. హన్మకొండ జిల్లాకు చెందిన సుధీర్ కుమార్, మాదిగ సామాజికవర్గానికి చెందిన నేత. అయితే కడియం శ్రీహరిని, ఆరూరి రమేష్‌ను ఎదుర్కోవాలంటే క్షేత్రస్థాయిలో మంచి ఫాలోయింగ్, పలుకుబడి ఉన్న నేత అయితేనే కరెక్ట్ అని భావించిన కేసీఆర్ సుధీర్ పేరును ప్రకటించినట్టు తెలుస్తోంది. మరి కేసీఆర్ వ్యూహం ఏంటన్నది ఎన్నికల్లో తెలుస్తుంది. ప్రస్తుతమైతే వరంగల్ నియోజకవర్గంలో ఆసక్తికర పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్ బరిలో ఉన్న ముగ్గురు నేతల్లో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఇద్దరూ బీఆర్ఎస్ నుంచి ఈ మధ్యే బయటికి రావటం గమనార్హం. దీంతో మొన్నటివరకు ఒకే కండువా వేసుకుని తిరిగిన నేతలు ఈరోజు ప్రత్యర్థులుగా మారి తలపడనున్నారు.

# సీబీఐ కస్టడీకి కవిత

మరోవైపు కస్టడీ సమయంలో ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు కుటుంబ సభ్యులను, తన తరుపు లాయర్లను కలిసేందుకు కవితకు కోర్టు అనుమతినిచ్చింది. ఈ క్రమంలో కవిత కస్టడీపై కోర్టులో ఇరువైపుల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కవిత అరెస్ట్ అక్రమంటూ ఆమె తరుపు లాయర్లు వాదించగా లిక్కర్ స్కాం కేసులో కవితనే ప్రధాన సూత్రధారి అని సీబీఐ అధికారులు ఆరోపించాంపు. ఇరు వర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జి కావేరి భవేజా సీబీఐ వాదనలతో ఏకీభవించారు. ఈ మేరకు కవితను మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ ఉత్వర్వులు ఇచ్చారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కవిత రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ రెండు పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వాటిని తోసిపుచ్చింది.

## పులివెందుల పూల అంగళ్ల వద్ద తేల్చుకుందాం రా

అవినాష్ రెడ్డి మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే వైసీపీ శ్రేణులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓటమి భయంతోనే వైసీపీ కార్యకర్తలు గొడవ చేస్తున్నారన్న షర్మిల తాను కూడా వైఎస్ఆర్ బిడ్డను అనే సంగతి మర్చిపోవద్దని వార్నింగ్ ఇచ్చారు.ఓటమి భయంతోనే అవినాష్ రెడ్డి తమ పర్యటనలు అడ్డుకుంటున్నారని షర్మిల ఆరోపించారు. ఎంతగా అరిచినా భయపడేది లేదన్న షర్మిల ఎంతగా అరుచుకున్నా అభ్యంతరం లేదని వైసీపీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఒకప్పుడు తాను జగన్‌కు బిడ్డలాంటిదానిని అని కానీ సీఎం అయ్యాక ఆయనతో తనకు పరిచయం లేదంటూ షర్మిల ఎద్దేవా చేశారు. అలాగే వివేకా హత్య విషయం కుటుంబం విషయం కాదన్న షర్మిల హత్యచేసిన వారికే జగన్ మళ్లీ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. వైఎస్ అవినాష్ రెడ్డి మీద గతంలో తనకు కోపం ఉండేది కాదనీ కానీ సీబీఐ విచారణలో అతనికి హత్యకు సంబంధం ఉన్నట్లు ఆధారాలు దొరికాయని షర్మిల విమర్శించారు. వైఎస్ వివేకా హత్య కేసులో హంతకులకు అండగా నిలుస్తున్నందుకే తాను కడప ఎంపీగా బరిలోకి దిగుతున్నట్లు షర్మిల చెప్పారు. ఈ పోరాటంలో న్యాయం, ధర్మం ఓవైపు అధర్మం, అన్యాయం మరోవైపు ఉన్నాయని షర్మిల అన్నారు. ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. మరోవైపు వైఎస్ వివేకా కుమార్తె సునీత సైతం ఇదే రీతిలో అవినాష్ రెడ్డికి సవాల్ విసిరారు. వైఎస్ వివేకా హత్యపై పులివెందుల పూల అంగళ్ల వద్ద తేల్చుకుందామంటూ సవాల్ చేశారు. అక్కడకు వస్తే వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందామని సునీత ఛాలెంజ్ చేశారు

# ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయాలి. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి.' అని అధికారులను సీఎం ఆదేశించారు.

### రైతులకు ఇబ్బంది లేకుండా..

కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో అన్నదాతలు ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని సీఎం రైతులకు విజ్ఞప్తి చేశారు. నేరుగా కళ్లాల నుంచి వడ్లను మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని ఒకటి రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టి మంచి రేటు పొందాలని సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని చెప్పారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.

### తాగునీటి సరఫరాపై

రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని సీఎం గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. 'తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. ఎక్కడైనా ఫిర్యాదు వచ్చినా వెంటనే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. ఏ రోజుకారోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారధ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలి.' అని సీఎం నిర్దేశించారు.

### భాగ్యనగరంలో..

హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తెచ్చుకోవాలని, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు. ఇటు సింగూర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. అటు, ఉద్దేశపూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అకారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# ఆ 2 దేశాలకు వెళ్లొద్దు

హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మొదట ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను ఖండించిన ప్రపంచ దేశాలు ఆ తర్వాత ఇజ్రాయెల్ చేపట్టిన భీకర యుద్ధాన్ని కూడా ఆపాలని సూచిస్తున్నాయి. ఈ క్రమంలోనే పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే భారతీయులకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి కీలక సూచనలు చేసింది. మిడిల్ ఈస్ట్ దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త వాతావరణం కారణంగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలకు ప్రయాణం చేయవద్దని పౌరులకు భారత విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లేందుకు సిద్ధమైన వారు తమ పర్యటనలను వాయిదా వేసుకోవాలని హితవు పలికింది. తదుపరి ప్రకటన ఇచ్చే వరకు ఈ సూచనలు పాటించాలని పేర్కొంది. హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ఏ క్షణమైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు చేయవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్న వేళ విదేశాంగ శాఖ ఈ అడ్వైజరీ జారీ చేసింది.ఇక ఇప్పటికే ఇజ్రాయెల్ లేదా ఇరాన్ దేశాల్లో ఉంటున్న వారు స్థానికంగా ఉన్న భారత రాయబార కార్యాలయంతో నిరంతరం టచ్‌లో ఉండాలని విదేశాంగ శాఖ సూచించింది. అక్కడి భారత రాయబార కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కూడా పేర్కొంది. యుద్ధం అనివార్యం అని వార్తలు వస్తున్న వేళ భారత పౌరులు తమ భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని బయటికి వెళ్లకుండా వీలైనంత మేరకు పనులు తగ్గించుకోవాలని సూచించింది. ఇక సిరియాలోని డమాస్కస్‌లో ఉన్న తమ రాయబార కార్యాలయంపై దాడి జరిగినప్పటి నుంచి ఇరాన్ తీవ్ర కోపంత ఊగిపోతోంది. అయితే ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని ఇరాన్ భావిస్తోంది. డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై జరిగిన దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన ఏడుగురు జనరల్స్ చనిపోవడం పట్ల ఇరాన్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని బహిరంగంగా ఇరాన్ ప్రకటనలు చేస్తోంది. అయితే ఇజ్రాయెల్‌పై స్వయంగా దాడి చేయకుండా లెబనాన్ లేదా సిరియా దేశాల నుంచి తన మద్దతుదారులైన హెజ్‌బొల్లా, ఇతర మిలిటెంట్ సంస్థలతో ఇరాన్ దాడులు చేయించవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపట్టింది.

# ఈ ఐదేళ్లలో బాగుపడింది ఐదుగురే

ఉంటాయో, తన ఆలోచనలు కూడా అలాగే ఉంటాయని చెప్పారు. రాబోయే 25 ఏళ్లలో ప్రపంచంలో ఎలాంటి మార్పులు ఉంటాయో, అవన్నీ తీసుకువచ్చి మన పిల్లలకు అందించాలన్నదే తన ఆలోచన అని వివరించారు. "జగన్ మోహన్ రెడ్డి ఈ మధ్య నేనొక్కడినే వస్తున్నాను నేను ఒంటరిని అంటున్నాడు. ఆయన ఒంటరి కాదు, శవాలతో వస్తున్నాడు, నేను నాయకులతో వస్తున్నాను. ఆయన శవరాజకీయాలు చేస్తాడు, నేను ప్రజారాజకీయాలు, పేదల కోసం రాజకీయాలు చేస్తాను. ఈ జిల్లాలో అమర్నాథ్ గౌడ్ అనే బాలుడ్ని చంపారు. ఈ ముఖ్యమంత్రి పరామర్శించాడా? అదే, టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి తప్పుడు పనులు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు చేసిన పార్టీ మాది. అంత కఠినంగా వ్యవహరించాం. చంపినవాళ్లు ఊళ్లో తిరుగుతూ ఇంకా బాధితులను బెదిరిస్తూనే ఉన్నారు.

పదవిని మేం బాధ్యతగా భావించాం వాళ్లు పదవిని వ్యాపారంగా భావించారు. జగన్ వస్తే పోలవరం పూర్తి కాదని, టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఒక్క ఏడాదిలోనే పూర్తి చేస్తాం అని చెప్పాను కానీ మీరు వినలేదు. ఇవాళ పోలవరం ఏమైందో చూడండి పోలవరంను గోదావరిలో కలిపేశాడు. ఆ ప్రాజెక్టు పూర్తవుతుందో, లేదో తెలియదు. మరో విషయం కూడా చెప్పాను ఇసుక దోపిడీ చేస్తారు, బకాసురులు వస్తారు, మీరు నష్టపోతారు అని చెప్పాను. ఇప్పుడు ఇసుక, భూగర్భ ఖనిజ సంపద ఏమైందో చూశారు. అమరావతిని చెడగొడతాడు అని కూడా అప్పుడు చెప్పాను. ఇవాళ చూడండి అమరావతి పూర్తిగా విధ్వంసం అయింది. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించి రాష్ట్రమంతటా దారుణంగా మార్చేశాడు.

జగన్ అధికారంలోకి వచ్చాక తెలంగాణతో పోల్చితే ఏపీలోచ్చాక పేదవాళ్ల సంఖ్య పెరిగింది.నేను చాలామంది ముఖ్యమంత్రులను చూశాను కొంతమంది ఫెయిల్ అయ్యారు, కొంతమంది అంతంతమాత్రంగా చేశారు, కొంతమంది ఫర్వాలేదనిపించుకున్నారు. కానీ, దేశ చరిత్రలోనే ఓ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మొదటి ముఖ్యమంత్రి ఈ జగన్ మోహన్ రెడ్డి. ఒకటీ రెండు కాదు అన్ని రంగాల్లో వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు. అన్ని వర్గాల జీవితాలతో ఆడుకుని అందరినీ భ్రష్టుపట్టించాడు. ఇక్కడ తుపాను వస్తే నేను వచ్చి పరామర్శించాను కనీసం ఈ ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చాడా? రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో ఎవరైనా బాగుపడ్డారా? ఈ ఐదేళ్లలో బాగుపడింది ఐదుగురే. వాళ్లలో మొదటి వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. రెండో వ్యక్తి విజయసాయిరెడ్డి, మూడో వ్యక్తి సజ్జల, నాలుగో వ్యక్తి సుబ్బారెడ్డి, ఐదో వ్యక్తి పెద్దిరెడ్డి వీళ్లు ఇంకెవరైనా బాగుపడ్డారా?ఇప్పుడు కొత్తగా క్లాస్ వార్ అంటున్నాడు నేను చెబుతున్నా ఇది క్యాష్ వార్. టీడీపీ హయాంలో కరెంటు చార్జీలు పెరిగాయా? అప్పుడు రూ.200 ఉన్న కరెంటు ఇప్పుడు రూ.2 వేలకు పెరిగింది. ఇప్పుడా బిల్లు చూపి ఈ దుర్మార్గులను ఎండగట్టండి. మూడు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచాడు. ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ మూసేశాడు.

పొరుగు రాష్ట్రాల్లో అన్న క్యాంటీన్లు ఉంటే, మన రాష్ట్రంలో ఉంటే తప్పేంటి? ఒకప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60, ఇప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.200. పదే పదే అబద్ధాలు చెబుతున్నాడు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చాడట. నువ్వు నెరవేర్చింది గుండు సున్నా కరెంటు చార్జీలు పెంచనన్నావు, మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్నావు ఇన్ని చెప్పావు. ఆ నాలుకకు ఏ మాత్రం మడతే లేదు చెప్పిన అబద్ధం మళ్లీ చెప్పకుండా కొత్త అబద్ధాలు చెప్పడంలో ఈ ముఖ్యమంత్రి దిట్ట. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.1000, ఇప్పుడు అది రూ.5000 ఈ డబ్బంతా జగన్ కు పోతోంది. నీతిమంతమైన పాలన ఇస్తున్నాడంటే, నీతి! ఇలా చెప్పుకోవడానికి సిగ్గు కూడా లేకుండా మాట్లాడతున్నాడు. ఈ నమ్మక ద్రోహానికి మీరు గుద్దే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలి" అని పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫెయిల్ కావడంతో విషం తాగి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**మదనపల్లె** ఇంటర్ ఫెయిల్ కావడం జీర్ణించుకోలేక, ఓ విద్యార్థిని విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల కథనం మేరకు.. రామసముద్రం మండలం, ఆర్. నడింపల్లి పంచాయతీ, శ్రీరాములవారిపల్లికి చెందిన బి.స్వాతి(17), మదనపల్లిలోని వెంకటరెడ్డి సిద్దార్థ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్ చదువుతోంది. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్వాతి ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపం చెందింది. ఆవులకు పిడిదలు రాకుండా కొట్టే మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి విద్యార్థినిని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**- రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



**జగిత్యాల** కెంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సినియర్ సిటిజెన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా,డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వృద్ధుల కోసం ప్రత్యేకసంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లోవృద్ధుల కోసం సమికృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయూయాల ని,టాస్కా కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసేందుకు వీలుగా వృద్ధులకు ప్రత్యేక క్యూ సదుపాయం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి వికాస్ రాజ్ కు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శులు బోబ్బాటి కరుణ,విట్ఠల్,రాజ్ గోపాల్ చారి,కోరుట్ల అధ్యక్షత పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు ఓజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,జిల్లా,డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం



**కోరుట్ల,** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్. కొత్త విద్యా సాగర్,డాక్టర్. ప్రభాకర్ ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు..ఈ సందర్భంగా సుమారు120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 మందికి కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించారు..ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ - రమ్య, లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ - రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గంద్ర దిలీప్ రావు, క్లబ్ నాయకులు ఎలిమిల్ల ఉషా కిరణ్, గుంటుక సురేష్ బాబు, ఎలిశెట్టి భూమరెడ్డి,పడాల నారాయణ గౌడ్, గుంటుక మహేష్, ఎలిమిల్ల రామ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు .

## ఇంటర్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**- విద్యార్థులను అభినందించిన డిజీఎం**

**ఎమ్మిగనూరు** ఏపీ లో 2023-2024 విద్య సంత్సరం లో ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకెండ్ ఇయర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఫస్ట్,సెకెండ్ ఇయర్ ఫలితాలలో నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి టౌన్ టాపర్స్ గా నిలిచారు. ద్వితీయ సంత్సరం ఎంపీసీ గ్రూప్ లో జీ సమీరా 989/1000, ఎల్ సాయి అనిల్ కృష్ణ 987/1000, కే సోని సౌభాగ్య 975/1000, ఎల్ ఇస్మాయిల్ జబియుల్లా 972/1000, యూ భావన శ్రీ 965/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ద్వితీయ సంత్సరం బైపీసీ గ్రూప్ లో కే రమ్య శ్రీ 975/1000,తులసి 961/1000 మార్కులు సాధించి టౌన్ తాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం ఎంపీసీ లో ఎస్ హేమ ప్రియ 464/470, జీ గాయత్రి 463/470,ఎస్ శివాని 462/470 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం బైపీసీ గ్రూప్ లో పీ నిఖిత శ్రీ 431/440, అబ్దుల్ గౌసీయ అంజుం 420/440 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ,తల్లిదండ్రులు,అధ్యాపక బృందానికి నారాయణ కళాశాల డిజీఎం గోవర్ధన్ రెడ్డి, డీన్ ఆంజనేయ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి, ఎమ్మిగనూరు నారాయణ కళాశాల ఏజీఎం రమణా రెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ బాబా లు అభినందించారు.

## టిఫిన్ చేస్తున్న వారిపై దూసుకుపోయిన బస్సు

**- బాలుడు మృతి**





**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరం హెరిటేజ్ కంపెనీ ఎదురుగా జాతీయ రహదారి పక్కన టిఫిన్ చేస్తున్న వారిపై అవంతి కాలేజీ బస్సు దూసుకుపోయింది. ఘటనలో ముస్లిం కుటుంబానికి చెందిన బాలుడు గౌస్(12) మృతి చెందాడు.మరో అయిదురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు. పెందుర్తి నుండి పిఠాపురం కారులో వెళ్తూ టిఫిన్ చేసేందుకు బయ్యవరం వద్ద బాధిత కుటుంబం ఆగింది

# కార్తికేయ మూవీ.. భజే వాయువేగం



ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ.యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




## షారూఖ్‌తో కలసి పనిచేయడమంటే ఇష్టం: ప్రియమణి

షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్‌సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.

# పుష్ప ది రూల్..

## ఆడియో రైట్స్ 60కోట్లు




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్? అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఓటిటిలోకి వచ్చేసిన గామి

విశ్వక్ సేన్, చాందినీ చౌదని హీరో హీరోయిన్లుగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గామి' . కార్తిక్ శబరీష్ నిర్మాతగా వచ్చిన ఈ మూవీకి నరేష్ కుమరన్ సంగీతాన్ని అందించారు. మార్చి 8న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 12 నుంచి జీ5 ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ స్నో కింగ్‌డమ్ లో మీడియాతో ముచ్చటించింది. స్నో కింగ్‌డమ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించటం ఇండియాలోనే ఇదే తొలిసారి. దీంతో మరోసారి ఈ సినిమా వార్తలలో హైలెట్ అవుతోంది.ఈ కార్యక్రమంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో ఇలా స్నో కింగ్‌డమ్‌లో నిర్వహించాలనే ఐడియా అంతా కూడా జీ5 టీమ్‌దే. ఇలాంటి ఐడియా నాకు ఎందుకు రాలేదని అనుకుంటున్నాను. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని కూడా ఇలా చలిలోనే చేసేవాడ్ని. గామిలాంటి సినిమాలకు మామూలుగా అవార్డులు, ప్రశంసలు వస్తుంటాయి.. కలెక్షన్లు రావని అంతా అనుకుంటారు. కానీ ఇది నా కెరీర్‌లో బి÷-గగెస్ట్ ఓపెనింగ్స్, కలెక్షన్లను సాధించింది. గామిలో కమర్షియల్ అంశాలేవీ ఉండవు. అయినా ఆడియెన్స్ చాలా బాగా ఆదరించారు. వారణాసిలోని ఘాట్‌లో శవాలు కాలుతున్నా కూడా ఓ 20 నిమిషాలు షూట్ చేశాం. చావుని వాళ్లు సెలెబ్రేట్ చేసుకున్నారు. అప్పుడు నాకు జీవితం చాలా చిన్నది అనిపించింది. ఇలాంటి కథను నమ్మాలి. నాకు పెద్ద రిస్క్ అనిపించలేదు. ఓ ఎ÷-లాప్ సినిమాను తీయడం కంటే.. ఇలాంటి కథను నమ్మడం బెటర్. 'గామి'ని థియేటర్లో అందరూ చూశారు. మాకు మంచి రివ్యూలు ఇచ్చారు. ఓటీటీలోనూ మా చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.డైరెక్టర్ విద్యాధర్ కాగిత మాట్లాడుతూ.. థియేటర్లో మా సినిమా కొంత మందికి అర్థం కాలేదనే కంప్లయింట్స్ వచ్చాయ్. ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మూడు నాలుగు సార్లు చూస్తే మా థీమ్ ఏంటి? మా కాన్సెప్ట్ ఏంటి? అన్నది అందరికీ ఈజీగా అర్థం అవుతుంది. మేం ఎప్పుడూ ఈ సినిమా కోసం లెక్కలు వేసుకోలేదు. చిన్నా, పెద్దా.. బ్జడెట్ అంటూ ఇలా లెక్కలేసుకుండా సినిమా తీశాం. అందరూ వీక్షించండని కోరారు.




# ఆకట్టుకోలేక పోయిన ఫ్యామిలీ స్టార్

## చిన్నా చితక సినిమాలదీ అదేదారి




ప్రతి శుక్రవారం టాలీవుడ్ లో చిన్న, పెద్ద సినిమాలు ఏవో ఒకటి విడుదలవుతూ ఉంటాయి. గత వారం విజయ్ దేవరకొండ నటించిన 'ఫామిలీ స్టార్' విడుదలైంది, అలాగే మలయాళంలో విజయవంతమైన సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో అనువాదం చేసి విడుదల చేశారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన సినిమాకి పరశురామ్ పెట్ల దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. అయితే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు అనే చెప్పాలి. ఈ సినిమాకి ఎందుకో అంతగా ఓపెనింగ్స్ రాలేదు, అలాగే విమర్శకుల నుండి కూడా ఈ సినిమాకి ప్రసంశలు రాలేదు. ఈ సినిమా విడుదలకి ముందు చిత్ర నిర్వాహకులు ఇది ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ప్రచారం చేశారు. కానీ సినిమాలో ఆ మధ్యతరగతి కుటుంబ కష్టాలు ఎక్కడా కనిపించలేదని, అదీ కాకుండా రెండో సగం పూర్తిగా భిన్నంగా ఉందని చెపుతున్నారు. ఏమైనా ఎంతో ఆశలు పెట్టుకున్న ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికిలబడింది. విజయ్ దేవరకొండకి ఇది ఒక ఎ÷-లాపు, అలాగే మృణాల్ ఠాకూర్ కి టాలీవుడ్ లో మొదటి ప్లాపు నమోదు చేసుకున్నారు అని అనలిస్ట్లు చెపుతున్నారు. ఇక మలయాళం సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో బాగానే నడిచింది అని చెప్పొచ్చు. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు కొంచెం ఆసక్తిగానే చూసారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా మలయాళంలో ఎక్కువ డబ్బులు వసూలు చేసిన సినిమాగా చరిత్ర సృష్టించింది. మామూలుగానే మలయాళం సినిమాలు అంటే ఈమధ్య తెలుగు ప్రేక్షకులు చూస్తున్నారు, అందుకని ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర బాగానే నడిచింది అని అంటున్నారు.మూడు సినిమాలు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', 'లవ్ గురు', 'శ్రీరంగ నీతులు', విడుదలయ్యాయి, కానీ బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక్క సినిమా కూడా ప్రభావం చూపించలేకపోయాయని అంటున్నారు. అంజలి నటించిన 50వ సినిమా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', కోన వెంకట్ రచన, నిర్మాత కూడాను. అయితే ఈ సినిమాకి అసలు ఎక్కడా బజ్ కనిపించలేదు, వినిపించలేదు అని అనలిస్ట్లు అంటున్నారు. విజయ్ ఆంటోనీ నటించిన డబ్బింగ్ సినిమా 'లవ్ గురు' సినిమాకి కూడా ఓపెనింగ్స్ అస్సలు లేకుండా పోయాయని అంటున్నారు. ఈ సినిమాకి కూడా బజ్ లేదని అంటున్నారు. ఇంకో చిన్న సినిమా 'శ్రీరంగ నీతులు' విడుదలైంది, సినిమాకి మంచి పాజిటివ్ టాక్ వుంది, కానీ ప్రేక్షకులు మాత్రం కరువయ్యారు అని తెలుస్తోంది.అలాగే డబ్బింగ్ సినిమా 'డియర్' విడుదలైంది. ఇందులో ఐశ్వర్య రాజేష్, జీవీ ప్రకాష్ కుమార్ జంటగా నటించారు, కానీ ఈ సినిమా విడుదలైనట్టుగానే ఎవరికీ తెలియదు అని అంటున్నారు. ఈ సినిమా కూడా ఇంకో డబ్బింగ్ సినిమా విడుదలైంది, వెళ్ళిపోయింది అనేట్టుగా వుంది అని చెపుతున్నారు. రెండు వారాల క్రితం విడుదలైన 'టిల్లు స్క్వేర్' ఇంకా బాక్స్ ఆఫీస్ దగ్గర కొంచెం నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. ఆ సినిమా ఇప్పటికే రూ. వందకోట్లకి పైగా కలెక్టు చేసి, నిర్మాతకి, డిస్టిబ్యూటర్స్ కి మంచి లాభాలు తెచ్చి పెట్టింది.



# మినరల్ వాటర్ ముసుగులో
# కెమికల్ వాటర్
## పట్టని ప్రభుత్వ యంత్రాంగం

- మినరల్ వాటర్ ముసుగులో గొంతుల్లో గరళం పోస్తున్న కేటుగాళ్ళు
- బాటిళ్ళలో బోరువాటర్ నింపి కెమికల్ కలిపి మినరల్ వాటర్ గా విక్రయాలు
- కాలనీలలో విచ్చల విడిగా కెమికల్ వాటర్ విక్రయాలు
- ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న కెమికల్ వాటర్
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లకు పర్మిషన్లు ఉన్నాయా.?
- వాటర్ ప్లాంట్ల పై అధికారులకు ఉదాసీన వైకరెందుకు
- అకస్మిక దాడులతో మినరల్ వాటర్ ప్లాంట్ల మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సృష్టిలో ప్రతి జీవరాశి మనుగడకు నీరు ఎంతో అవసరం. త్రాగునీరు లేకపోతే మానవాళే లేదు. ప్రపంచంలో కేవలం పది శాతం నీరు మాత్రమే తాగేందుకు అనువైనది కాగా మారుతున్న కాలక్రమంలో పెరిగిపోతున్న జనాభా వల్ల మంచినీటి కొరత రోజు రోజుకు పెరిగిపోతోంది. భూగర్భజలాలు అడుగంటడం, నీటి కాలుష్యం పెరిగిపోవడంతో మనుషుల జీవన విధానం, ఆరోగ్యంపై తీవ్రం ప్రభావం చూపుతుంది. ఒకప్పుడు పల్లెల్లో బావులు, బోర్ల నుంచి వచ్చే నీటిని, పట్టణాలు, నగరాల్లో నల్లాల నీటినే తాగేవారు. కాని మారుచున్న కాలానికి అనుగుణంగా ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు మినరల్ వాటర్‌ను వాడేందుకు అలవాటు పడ్డారు. ప్రజల తాగునీటి అవసరాలను ఆదాయ వనరులుగా మార్చుకున్న వ్యాపారులు నగరాలతో పాటు గ్రామాల్లోను పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మినరల్ వాటర్ వ్యాపారాన్ని దిగ్విజయంగా నిర్వహించుకుంటున్నారు. అయితే కాసుల కక్కుర్తితో కనీస ప్రమాణాలు పాటించకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత శాఖల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి విచ్చల విడిగా కెమికల్ వాటర్ విక్రయాలు చేస్తు ప్లాంట్ల వద్దక బాటిల్ (20 లీటర్లు) రూ.20 ఇంటికి సరఫరా చేస్తే రూ.40 రూపాయలు వసూలు చేస్తు ఎవరికి వారు రేట్లు నిర్ణయించుకుంటున్నారు. ఇక వేసవి కాలంలో నీటి వినియోగం మరింత పెరుగడంతో దీనిని అవకాశంగా తీసుకొని మరింత అధికంగా కెమికల్ వాటర్ సప్లై చేస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.



### వాటర్ ప్లాంట్లపై అధికారుల ఉధాసీనత

వాటర్ ప్లాంట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే ముందు సంబంధిత అధికారుల అనుమతులు అవసరం. కాని నేడు మినరల్ వాటర్ వ్యాపారం ఒక పెద్ద మాఫియాగా మారడంతో మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అంతేకాక పర్యవేక్షించే ఆధికారుల ఉధాసీన వైకరి మూలంగా రెచ్చిపోతున్న మినరల్ వాటర్ వ్యాపారులు నిబంధనలకు వ్యతిరేకంగా విషతుల్యమైన రసాయణాలను కలిపిన నీటిని సరఫర చేస్తు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుచున్నారు.

కెమికల్ వాటర్ సరఫరాపై వస్తున్న పిర్యాదులు,ఆరోపణలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడమే కాక పరోక్షంగా వాటర్ ప్లాంట్ల వ్యాపారులతో కుమ్మక్కై మినరల్ వాటర్ ముసుగులో కెమికల్ వాటర్ వ్యాపారాలకు సహకరిస్తిన్నట్లు సమాచారం. తాగునీటితోనే ప్రజల ఆరోగ్య భద్రత ఉంటుందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే వాటర్ ప్లాంట్లపై అకస్మిక దాడులు జరిపి మినరల్ వాటర్ ముసుగులో కెమికల్ వాటర్ విక్రయాలు, పరిశుభ్రత, మినరల్ వాటర్ తయారీలో నిబందనల ఉల్లంగణతో పాటు ప్లాంట్ల ఏర్పాటలకు సంబందించిన అనుమతులను పరిశీలించి అక్రమార్కుల భరతం పట్టాల్సిన అవసరం ఏంతైనా ఉంది. ఇక ప్రజలు కూడా తమ ఇంటికి వచ్చిన వాటర్ బాటిల్‌లో ఉన్నది మినరల్ వాటరేనా కాదా అనేది తాగేముందు చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మినరల్స్ మిక్స్ చెయ్యక పోయినా సరే కాని అవి మంచి నీళ్లు అయితే చాలు. రాష్ట్రంలో హైదరాబాద్ నగరంతో పాటు నగరాలు పట్టణాలు, గ్రామాలలో వాటర్ దందా దర్జాగా సాగుతు మినరల్ వ్యాపారం విస్తరిస్తోంది. మినరల్ వాటర్ పేరుతో జనం జేబుకు చిల్లు కొట్టడమే కాక మంచి నీరు సరఫరా చేయకుండా ఒళ్ళు కూడా గుల్ల చేస్తున్నారు.

### మినరల్ వాటర్ మాఫియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మనం తాగే మినరల్ వాటర్ నాణ్యత ఎలా నిర్ధారిస్తారు, ల్యాబ్‌లో ఏలాంటి టెస్టులు చేస్తారు, ఐ.ఎస్.ఓ స్టాండర్డ్స్ ఎలా ఉండాలి అనే సమాచారాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంల్లో రెచ్చిపోతున్న మినరల్ వాటర్ వ్యాపారులు బోర్ వాటర్‌ను బాటిల్‌లో నింపి విషతుల్యమైన కెమికల్స్ కలిపి బ్రాండెండ్ వాటర్‌గా కవరింగ్ ఇస్తు విక్రయాలు సాగిస్తున్న కేటుగాళ్ల భరతం పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శుద్ధ జలాల పేరుతో గొంతులో గరళం పోస్తోన్న దళారీల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తు నిబంధనలు పాటించని వాటర్ ప్లాంటులపై అధికారులు అకస్మిక దాడులు జరిపి ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుచున్న మినరల్ వాటర్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన గురుతర భాధ్యత ప్రభుత్వం పైన ఉంది. మరి ప్రభుత్వ ఆ దిశగా అడుగులు వేస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

# బీజేపీకి ఓటు అడిగే
# హక్కు లేదు

- ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు
- చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి
- 14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ' తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డి నిజాయితీపరుడైన
# మోసగాడు

## - ఆయన అదృష్టంపై నాకు బాధ లేదు

- తాను బీజేపీలోకి వెళ్లనని రేవంత్ రెడ్డి చెప్పగలరా? అని ప్రశ్న
- కవిత అరెస్టుపై లీకులు ఇచ్చారని విమర్శ
- మళ్లీ చెబుతున్నా, ఈడీ, మోదీ, బోడీ ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డికే శిక్ష పడలేదు, నన్ను అరెస్ట్ చేస్తారా? అన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ రెడ్డి నిజాయతీపరుడైన మోసగాడని ఆయన చెప్పి మరీ ప్రజలను మోసం చేశాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు మోసపోవాలని కోరుకుంటారని కాబట్టి మేం వారిని మోసం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. అలా చెప్పి మరీ చేసినందుకు గాను ఆయన నిజాయతీ మోసగాడు అని ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు కేసు ముద్దాయి రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్లడం ఖాయమన్నారు. తాను బీజేపీలోకి వెళ్లడం లేదని రేవంత్ రెడ్డి చెప్పగలరా.? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ వద్ద రేవంత్ రెడ్డి మాట చెల్లుతుందనేది వట్టిదే అన్నారు. అసలు ఆయన బండి సంజయ్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి బీజేపీ నేతల గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవడమే తన లక్ష్యమన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం పట్ల తనకు ఎలాంటి విచారం లేదన్నారు. రేవంత్ రెడ్డి గతంలో తనకూ దోస్తేనని ముఖ్యమంత్రి అయ్యాడని ఆయన అదృష్టవంతుడు అన్నారు. కానీ ఆయనకు పదవి వచ్చినందుకు తనకు ఎలాంటి విచారం లేదన్నారు. తన టార్గెట్ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడం మాత్రమే అన్నారు. తెలంగాణ ప్రజల కోసం మాట్లాడే బీఆర్ఎస్ ఉండాలన్నారు. బీఆర్ఎస్ బాగుంటే తెలంగాణ బాగుంటుందన్నారు.

### కవిత అరెస్ట్‌పై రెండు నెలలుగా లీకులు

కవిత అరెస్ట్‌పై రెండు నెలలుగా లీకులు ఇస్తున్నారని కేటీఆర్ అన్నారు. 2023లో తొలుత బీజేపీ వాళ్లు లీకులు ఇచ్చారని, ఆ తర్వాత ఈడీ, సీబీఐ వచ్చి విచారణ చేశాయన్నారు. కవిత నిజంగానే తప్పు చేసి ఉంటే ఇప్పటి వరకు ఆధారాలు ఎందుకు చూపించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇదో డైలీ సీరియల్ డ్రామాలా నడుస్తోందన్నారు. కవిత అకౌంట్ నుంచి డబ్బులు పోయాయా? వచ్చాయా? చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఈడీ, సీబీఐలను ప్రతిపక్షాల మీదికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్ లొంగడు కాబట్టి జైల్లో పెట్టారన్నారు. అదానీ కోసం దేశంలో పాలసీలు మార్చిన ఘనత మోదీది అన్నారు. ఈ దేశంలో మీడియా అంతా మోదియా అయిపోయిందని ఎద్దేవా చేశారు.

### మళ్లీ చెబుతున్నా, ఈడీ, మోదీ, బోడీ ఏం చేసుకుంటారో చేసుకోండి

ఇదివరకు చెప్పాను, మళ్లీ చెబుతున్నాను ఈడీ, మోదీ, బోడీ ఏం చేసుకుంటారో చేసుకోండి అని వ్యాఖ్యానించారు. తాము మాత్రం అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలకు దిగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదని బెదిరింపు పాలన అన్నారు. రేవంత్ రెడ్డి అయిదేళ్లు సుభిక్షంగా పాలించాలని కోరుకుంటున్నానని కానీ నల్గొండ, ఖమ్మం బాంబులు ఆయన పక్కనే ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి అయిదేళ్లు అధికారంలో ఉండి 420 హామీలు అమలు చేయాలన్నారు. కానీ రేపు ఏం జరుగుతుందో చెప్పలేమన్నారు. అన్నీ లెక్కలు చూశాకే హామీలు ఇస్తున్నామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు చెప్పారని, మరి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తమకు రాముడితో ఎలాంటి తగాదా లేదని బీజేపీని మాత్రం తొక్కేస్తామన్నారు.

### రేవంత్ రెడ్డికే శిక్ష పడలేదు, నన్ను అరెస్ట్ చేస్తారా.?

ఫోన్ ట్యాపింగ్ లేదా ఏ అంశంలోనూ తాను తప్పు చేయలేదన్నారు. అలాంటప్పుడు తనను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి ఎనిమిదేళ్ళయినా ఇంకా శిక్ష పడలేదన్నారు. మన దేశంలో కసబ్ వంటి ఉగ్రవాదికే శిక్ష పడేందుకు ఏళ్లు పట్టిందన్నారు. మేం పదేళ్లలో ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తాను తప్పు చేసి ఉంటే కేసు పెట్టుకొని ఏం చేస్తారో చేసుకోండన్నారు. బీఆర్ఎస్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయేవాళ్లు వెళ్లవచ్చునన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.

# ఉమ్మడి సభలపై
# ప్రత్యేక కార్యాచరణ

## - ఏపీలో ఎన్డీఏ కూటమి కీలక నిర్ణయాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల గడువు సమీపిస్తూండటంతో గెలుపు వ్యూహాలపై ఎన్డీయే కూటమి దృష్టిసారించింది. ఈ మేరకు కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కీలక నేతలు తాడేపల్లిలోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో సమావేశం అయ్యారు. దాదాపు 2 గంటలకుపైగా కొనసాగిన ఈ సమావేశంలో చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, మాజీమంత్రి సిద్ధార్థ నాథ్ సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రచారంతో పాటు, సీట్ల సర్దుబాటు వ్యవహారంపై నేతలు చర్చించారు. ఉమ్మడిగా నిర్వహించే సభలకు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఎన్నికల సమీపిస్తుండడంతో ప్రచారానికి పలువురు స్టార్ క్యాంపెయినర్లను కూడా ఎన్డీయే కూటమి ఎంపిక చేసింది. ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం బూత్ లెవల్, అసెంబ్లీ లెవల్ నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రచారం, ఎన్నికల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించేందుకు, వ్యూహాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఖరారు చేశారు. ఓట్ల బదిలీపై క్షేత్ర స్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై కూడా నేతలు చర్చించారు. చాలా ప్రాంతాల్లో నేతలు మంచి సమన్వయంతో వెళ్తున్నారని, ఇది మంచి పరిణామమని నేతలు అభిప్రాయపడ్డారు. సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే తరహా ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించాలని ఎన్డీఏ నేతలు నిర్ణయించారు. ప్రభుత్వం చేస్తున్న అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్‌కు ఉమ్మడిగా ఫిర్యాదులు చేసి చర్యలు తీసుకునే వరకు పోరాడాలని నిర్ణయించారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేసేలా ఎన్నికల సంఘంతో నిరంతరం మాట్లాడుతూ రియల్ టైంలో సమస్యలను ఈసీ దృష్టికి తీసుకువెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించారు. కూటమి తరుపున ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీతో సహా బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ వంటి అగ్రనేతలు పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం కానున్నాయి. మరో వైపు కొన్ని సీట్ల విషయంలో ఏర్పడిన గందరగోళాన్ని తెరదించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆనపర్తి అభ్యర్థిని మార్చి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి భార్యను బీజేపీ తరపున బరిలోకి దించేందుకు అంగీకరించినట్లుగా తెలుస్తోంది. నల్లమిల్లి పార్టీ మారేందుకు నిరాకరిస్తున్నారు. ఒక వేళ ఆనపర్తి టీడీపీ తీసుకున్నట్లయితే ఇతర చోట్ల సీటు కేటాయించడం అంత సులువు కాదు కాబట్టి ఈ అంశంలో అభ్యర్థి మార్పునే పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588